THE TIMES OF INDIA
సమయం

# షూ పాలిష్ ఫ్యాక్టరీ.. జీడి తొక్కలు.. నకిలీ టీ పౌడర్.. అరేయ్ ఏంట్రా ఇది..!

Krindinti Ashok | Samayam TeluguUpdated: Dec 19, 2021, 11:18 PM

East godavari జిల్లాలో నకిలీ పౌడర్ దందాను పోలీసులు గుర్తించారు. అనపర్తి మండలం దుప్పలపూడిలో షూ పాలిష్ తయారీ కేంద్రంతో అనుమతి తీసుకుని పరిశ్రమను ఓపెన్ చేశారు. కానీ అందులో..



జీడి పిక్కల తొక్క బస్తాలు

పేరుకు షూ పాలిష్ పరిశ్రమ ఓపెన్ చేశారు. రహస్యంగా జీడి పిక్కల తొక్కలను సేకరించి నకిలీ పౌడర్ దందాకు తెరలేపారు. తమను ఎవరూ గుర్తించరులే అనే ధైర్యంతో దందా సాగించారు. కానీ కాసులకు కక్కుర్తిపడి కల్తీ దందా కొనసాగిస్తూ.. పోలీసుల చేతికి చికకారు. నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి.. గుట్టురట్టు చేశారు.

పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలం దుప్పలపూడిలో షూ పాలిష్ తయారీ కేంద్రంతో అనుమతి తీసుకుని పరిశ్రమను ఓపెన్ చేశారు. అయితే రహస్యంగా జీడి పిక్కల తొక్కలను తీసుకువచ్చి.. నకిలీ టీ పౌడర్ తయారీకి తెరలేపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఈ పరిశ్రమపై దాడులు నిర్వహించారు. 2 వేల బస్తాల జీడి పిక్కల తొక్కను స్వాధీనం చేసుకున్నారు.

దుప్పలపూడి గ్రామంలోని పాడుబడ్డ గోడౌన్లో కాళ్ళకూరి శ్రీను అనే వ్యక్తి నకిలీ పౌడర్ దందా నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ పి.వాసు తెలిపారు. రెవెన్యూ అధికారులు గోడౌన్లను సీజ్ చేశారు. కాగా ఇటీవలె బిక్కవోలు మండలంలోని ఎస్ఆర్ పేటలో నకిలీ టీ పౌడర్ ముఠాను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. టీ పౌడర్ తయరీకి జీడిపిక్కల తొక్కలు, నిర్మా వాషింగ్ పౌడర్, ఎర్రమట్టిని వినియోగిస్తున్నారు. టీ వాసన వచ్చేందుకు రసాయనాలు కలుపుతున్నారు. ప్యాకింగ్ చేసుకుని.. గ్రామాలు, రద్దీ ప్రదేశాలలో ఉన్న టీ దుకాణాలు, చిన్న హొటళ్లకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు.

**Source:** https://telugu.samayam.com/andhra-pradesh/rajahmundry/fake-tea-powder-making-gang-arrested-in-anaparti-east-godavari-district/articleshow/88377973.cms